




జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 26 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 3

# ఖమ్మంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న డా. తుమ్మల యుగంధర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరంలో నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాల్లో డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.సి ఎస్ ఐ చర్చ్, గ్రేస్ మినిస్ట్రీస్, బెరాకా చర్చ్, కల్వరి మినిస్ట్రీస్, ఎల్ షద్దాయ్ తదితర పలు ప్రార్ధనా మందిరాలలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం క్రైస్తవులకు ఆనందం, ఆశ మరియు ప్రేమను పంచే రోజు అని పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి, సత్యం, సేవా భావాన్ని ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అనుసరించాలని పిలుపునిచ్చారు. అలాగే చెడు వ్యసనాలను విడిచిపెట్టి, క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని, సమాజంలో ప్రేమ, ఐక్యత పెరగాలని కోరుకుంటూ ఖమ్మం నగరంలోని క్రైస్తవ భక్తులందరికీ డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ,తుంపాల కృష్ణమోహన్ మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీస్తు జన్మదినం ప్రపంచానికి ఆదర్శం - డాక్టర్ మట్టా

- చిన్నారులు,పాస్టర్లచే ప్రార్ధన చేపించుకున్న మట్టా
- ప్రతి చర్చ్ కి కేకు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ఏసుక్రీస్తు జన్మదిన ప్రపంచానికే ఆదర్శం అని సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని ప్రతి చర్చ్ లోకి ఆయన వెళ్లి కేకు పంపిణీ చేశారు. పాస్టర్లు,చిన్నారులచే ప్రార్థన చేపించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు అత్యంత ప్రీతికరమైన పండుగ క్రిస్మస్ పండగని, ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే పండగానే, ఏసు క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ఏసుప్రభువు లో ఉన్న ప్రేమ,దయా,జాలి కరుణ ప్రతి ఒక్కరిలో ఉండి ఆయన ఆదర్శంగా తీసుకోవాలని భక్తులకు తెలియజేశారు. అనంతరం ఆలయాల్లో కేకు కట్ చేసి, చిన్నారిలకు,పెద్దలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు

మిగతా 2 లో...

# ఏసు మార్గంలో మనమందరం నడవాలి..



**కల్లూరు, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:** క్రిస్మస్ పర్వదిన పుష్కరించుకొని కల్లూరు లోని పలు చర్చిల లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ముందుగా కల్లూరు లోని బేతేస్తా ప్రార్ధన మందిరం, కృప సత్య ప్రార్ధన మందిరం, టీజీఎం మినిస్ట్రీ చర్చ్, ఇమ్మానియేల్ బాపిస్టు చర్చ్, శాంతి నగర్ లలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని ఆయన విశ్వాసులకు, దైవజనులు అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా చర్చి లలో కేకులు కట్ చేసి, టిజియం చర్చి నందు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు, కృపా సత్య ప్రార్ధన మందిరం పాస్టర్ పి.దయాకర్ సండ్ర వెంకటవీరయ్య ను

మిగతా 2 లో...




# పేదరికం అడ్డంకి... పరుగుల రాణి ఉమా ప్రతిభకు దాతల చేయూత కావాలి

**ముదిగొండ, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలనే ఆశ ఉన్నా పేదరికం ఆమె ప్రతిభకు అడ్డంకిగా మారింది. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గంధసిరి గ్రామానికి చెందిన బుయ్య ఉమా ఈనెల 28న నేపాల్ లో జరగనున్న ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్–2025కు ఎంపికై జిల్లా కీర్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే అవకాశాన్ని దక్కించుకుంది. అయితే ప్రయాణ ఖర్చులు, వసతి తదితర అవసరాలకు సుమారు రూ.30 వేల వరకు వ్యయం అవుతుండటంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఉమా ఈ అవకాశం వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో దాతల సహకారం కోసం ఎదురుచూస్తోంది. గతనెల 12న గోవాలో జరిగిన నేషనల్ యూత్ ఛాంపియన్ షిప్లో 100 మీటర్ల పరుగు పందెంలో ఎనిమిది రాష్ట్రాల క్రీడాకారులతో పోటీపడి ఉమా రెండో స్థానం సాధించి గోల్డ్ మెడల్ పథకం పొందింది. ఆ ప్రదర్శనతో అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. "దాతలు ముందుకు వచ్చి అవకాశం ఇస్తే నా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో నిరూపిస్తాను" అని ఉమా పేర్కొంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు స్పందించి సహాయం అందించాలని ఆమె కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఫోన్ పే నెంబర్ 9505154541, అకౌంట్ నెంబర్ : 37174329851.

## తొర్లపాడు చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ షేక్ కన్నం సాహెబ్

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్






**మధిర ప్రజా జ్యోతి** ప్రపంచవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్న క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తొండల గోపవరం మరియు తొర్లపాడు గ్రామాల్లో ఉన్నటువంటి చర్చిలలో స్థానిక నాయకులు మరియు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ లతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా ఉండే భారతదేశంలో మతాలకతీతంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరంగా ఉందని ఆ యేసుక్రీస్తు చూపించిన సత్యం అహింసా ధర్మం అను సూత్రాలతో మహాత్మా గాంధీ జి సైతం ప్రేరణ పొంది భారతదేశనికి స్వాతంత్రాన్ని అందించినటువంటి వ్యక్తి జాతిపితగా నిలిచారని అటువంటి సుగుణాలున్న ఏసుక్రీస్తు మార్గం అందరికీ ఆచరణీయం అనుచర సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు జయరాజు మరియు తొండల గోపవరం మాజీ సర్పంచ్ లింగపోగు సీతాకుమారి వాసిరెడ్డి రవికుమార్ నరెడ్ల వెంకటరెడ్డి నల్లమల బాబురావు గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ మేడేపల్లి భవాని బొబ్బిలి వీర వెంకయ్య వేల్పుల సత్యనారాయణ కాశీబోయిన శేషు కుమార్ చేబ్రోలు సాంబయ్య బొబ్బిళ్ళ రాంబాబు మామిళ్ళ నరేష్ తలుపుల బిక్షమయ్య నల్లమల రామ్మోహన్రావు చేబ్రోలు వేలాద్రి రాజేశ్వరి మేడేపల్లి సతీష్ మేడేపల్లి మాధవరావు వేల్పుల సురేష్ కాశిబోయిన ఆకాష్ పగడాల సురేష్ చేబ్రోలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలంలోని స్థానిక వృద్ధాశ్రమంలో క్రిస్మస్ పం డుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆక్టివ్ ప్రెస్ క్లబ్ మెంబర్ నేటి గద్దర్ వార్త పత్రిక విలేఖరి సగుర్తి ముత్యాలరావు కుటుంబ సభ్యులు కలిసి వృద్ధులకు వితంతువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముత్యాలరావు మాట్లాడు తూ ప్రతి సంవత్సరం ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ సంవత్సరం అనాధాశ్రమంలో క్రిస్మస్ పండుగను జరుపుకోవడం పట్ల చాలా ఆనందంగా ఉందని అందులోను వృద్ధులకు వికలాంగులకు అన్నదానం చేయటం దేవుడు కల్పించిన గొప్ప ధన్యతగా భావిస్తున్నానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్వర్ణలత సగ్గుర్తి మహతి సగ్గుర్తి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ క్రిస్మస్ అందరికీ మేలు జరగాలని ప్రార్ధించిన దైవ సేవకులు

**వేంసూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** మండలంలో క్రిస్మస్ రోజు కావటంతో అన్ని చర్చిలలో ఈరోజున క్రిస్మస్ ఆరాధనలో అద్భుతంగా జరిగాయి ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25న ఏసుక్రీస్తు జయంతి వేడుకలు జరుపుకుంటారు అందులో భాగంగా భారతదేశంలోని కూడా క్రైస్తవలు ఈ రోజున క్రిస్మస్ ఆరాధనులు చేస్తారు మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో చర్చిల్లో ఈ రోజున క్రిస్మస్ ప్రార్ధనలు జరిగాయి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు స్వీట్ తో క్రిస్మస్ శుభాకాంక్షలు ప్రజలకు చెప్పారు.దైవ సేవకుల యొక్క ప్రార్ధనలు నాయకులుకోరారు మొత్తానికి ఈరోజు చర్చిలు ఆత్మీయ ఆరాధనతో భక్తులతో మెరిసిపోయాయి.





## ఓడిపోయిన సర్పంచి అభ్యర్థి పద్మ బద్రీలను పరామర్శించిన టీడీపీ జిల్లా నాయకులు





**పాలేరు ఆర్.సి డిశంబర్ 25 ప్రజా జ్యోతి**

గ్రామపంచాయతీలో రెండో దఫా జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలైన పాల్యా పద్మ బద్రీ ని ఖమ్మం జిల్లా తెలుగు దేశం మహిళ కమిటీ పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవిని కాదు ప్రజల గుండెల్లో మీ భార్యాభర్తలు స్థానం సంపాదించుకున్నారని వారు అన్నారు. గుండె నిబ్బరంతో ఉండాలని వారికి ధైర్యం చెప్పారు. అధికార పార్టీ ఆగడాలను తట్టుకొని, పోలీసులు, అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసినా తెలుగుదేశం అభ్యర్థులు గ్రామాలలో వీరోచితంగా పోరాటం చేశారని అన్నారు. గ్రామాలలో మార్పు మొదలైందని, అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని, భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో ఓడిపోయిన అభ్యర్థులను ప్రజలు తప్పక ఆశీర్వదిస్తారని, మరింత ధైర్యంతో, అదే పోరాట స్ఫూర్తితో గ్రామ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు మందపల్లి కోటేశ్వరరావు,2వార్డు మెండర్ శంకర్, సీపీఎం పార్టీ రైతు సంఘం అధ్యక్షులు బిక్కసాని గంగాదర్, ఇంటూరి సురేష్, దరావతు రవి, వడ్యా రూపా, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కట్టా భరత్, బాణోతు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

**- ఎన్నికల మేనిఫెస్టో మాట నిలబెట్టుకున్న సర్పంచ్ హీరాలాల్.**

**- ముఖ్యఅతిదులు గా పాల్గొన్న సీఐ సాగర్, ఎస్సై గోపి.**





**కారేపల్లి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ మహిళలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్అన్న చీరల కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ నూతన సర్పంచ్ భానోత్ హిరాలాల్ అధ్యక్షతన క్రిస్టియన్ మహిళలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కారేపల్లి సిఐ నూనావత్ సాగర్ , ఎస్సై బైరు గోపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. గ్రామ సర్పంచ్ హిరాలాల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో క్రిస్టియన్ మహిళలకు చీరల పంపిణీ చేస్తానని మాట ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేర్చానని అలాగే నేను మాటల మనిషి కాదని చేతల మనిషిని భవిష్యత్తులో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తానని గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ అనంతరం పాస్టర్ చే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలను నిర్వహించి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, వార్డు మెంబర్లు , గ్రామపంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ భీముడు, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, గుగులోత్ భగవాన్దాస్ , భుక్య సక్రియ , గూగులోత్ బాబు,ధర్మ, రాంబాబు, గుగులోత్ నాగవేణి,మోతిలాల్, నాగేష్, దిలీప్, జరపల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

**అతిథులను సన్మానించిన సర్పంచ్ దంపతులు.**

చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కారేపల్లి సిఐ నూనావత్ సాగర్, ఎస్సై బైరు గోపీ లను సర్పంచ్ బానోత్ హీరాలాల్ దంపతులు శాలువాలతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీస్తు జన్మదినం ప్రపంచానికి ఆదర్శం.. డాక్టర్ మట్టా




(మొదటి పేజీ తరువాయి...)

చల్లగుండ్ల నరసింహారావు, తోట సుజలా రాణి, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, దూదిపాల్ల రాంబాబు, యూనిస్, దీపక్, రామారావు, పాస్టర్ నందికోల యాకోబు, ప్రసాద్, జ్యోతి, కుమారి, అనూషా, నాని, స్వామి, చింటూ, భారతి, రవీందర్, సత్యనారాయణ, ఉమా, సురేష్, సువర్ణ, శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

## ఏసు మార్గంలో మనమందరం నడవాలి



(మొదటి పేజీ తరువాయి...)

పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, కల్లూరు మాజీ జెడ్పిటిసిలు లక్కినేని రఘు, మేకల కృష్ణ , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ యువజన శాఖ మండల అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, పెద్ద బోయిన మల్లేశ్వరరావు,కొరకొప్పు.ప్రసాద్, ముస్లిం మైనార్టీ మండల సదర్ సయ్యద్.రావుఫ్ పార్టీ నాయకులు రాయి సూర్యనారాయణ, వల్లభనేని రవి, కాటేపల్లి రజనీకాంత్, అజ్మీర జమలయ్య, బానోతు కృష్ణ, చారుగుండ్ల సందీప్ శంకర్రావు, పిచ్చిరెడ్డి, బుర్రి. నర్సింహా రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, టైలర్ ప్రసాద్, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్ రాచప్రోలు రాజశేఖర్, ఏనుమల శివ, కంచ పోగు సురేష్ మౌర్య, గౌరీ, అదూరి.కిరణ్, వెంగళ వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్( కార్ ), గద్దల శంకర్రావు, ఖమ్మంపాటి లక్కి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- 15 చర్చిలకు కేకులు,స్వీట్లు పంపిణీ చేసిన మధుబాబు
- పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రేవతి





**సత్తుపల్లి డిసెంబర్25(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామ పంచాయతీ లో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా 15 చర్చిలకు కేకులు, స్వీట్ బాక్స్ లు గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో, సర్పంచ్ కాకర్ల రేవతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు ఎంత ఇష్టమని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండే విధంగా అందరికీ స్వీట్స్ కేకులు పంపిణీ చేశానని, గతంలో కూడా ఆలయాలకు కుర్చీలు, వారికి కావలసిన సౌకర్యాలను పూర్తిగా సమకూర్చాలని తెలియజేశారు. మధుబాబు యూత్ సభ్యులు ప్రతి ఆలయంలోకి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి దాసరి వెంకటరామిరెడ్డి స్వయంగా హాజరై చర్చిలో కేకు కట్ చేసి పాస్టర్ కు తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెజవాడ రాధ, కోలగట్ల చెన్నకేశవ రావు,యామాల ముత్యాలరావు, కావేటి అప్పారావు,బండారు మారే శ్వర రావు, బత్తుల నారాయణ,చెమట వెంకటేశ్వరరావు, ఎస్ కే సుభాని,కోటమర్తి జవహర్లాల్,కోటమర్తి రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కాలసాని, బెజవాడ మనోజ్, నాగేశ్వరరావు,చిన్ని, వెంకటేశ్వరరావు,ఊకే చలమారావు, కోటా శీను తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పాలకవర్గం ఆధ్వర్యంలో చర్చిలకు కేకు, స్వీట్లు పంపిణీ



**సత్తుపల్లి డిసెంబర్25(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల ఇటీవల ఏర్పడిన నూతన పాలకవర్గం సర్పంచ్ అయినంపూడి శ్రీనివాస రావు,ఉపసర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదిన సందర్భంగా 6 చర్చిలకు స్వీట్లు,కేకులు పంపిణీ చేశారు. పాలక వర్గం తో కలిసి ఆలయాల్లోకి వెళ్లి కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు క్రైస్తవులకు ఇష్టమైన పండుగ క్రిస్మస్ పండుగ అని, ఆరోజు ప్రతి క్రైస్తవులు చాలా సంతోషంగా ఉంటారని, ఆయన సేవలు అమోఘమైనవని, మానవాళి కోసం మానవ రూపంలో జన్మించిన మహనీయుడని తెలియజేశారు. కొత్త పాలకవర్గంతో ఆలయాల్లో స్వీట్లు,కేకులు పంపిణీ చేయడం ఆనందకరంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దేశి రెడ్డి సౌజన్య, కూరపాటి శ్యామల,ఇటుకల గోపి, తొగర్త రంగమ్మ,కొలికి పోగు రాద, లతోపాటు, దేశిరెడ్డి వెంకట్రామిరెడ్డి బొమ్మరెడ్డి కేశవరెడ్డి, దేశి రెడ్డి శేఖర్ రెడ్డి,కనుమత రెడ్డి కేశవరెడ్డి,పాస్టర్లు, భక్తులు ఉన్నారు.

## క్రీస్తు బోధనలు చిరస్మరణీయం

- న్యూ లక్ష్మీపురం నూతన సర్పంచ్ సలీమా ఖాసిం మున్నిసా బేగం



**ముదిగొండ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** న్యూ లక్ష్మీపురం స్థానిక కాలనీలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో న్యూ లక్ష్మిపురం స్థానిక సర్పంచ్ సలీమా ఖాసింమున్ని షా బేగం మరియు టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ జిల్లా నాయకులు బంక మల్లయ్య తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఆమె కొనియాడారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు వారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప సర్పంచ్ రమాదేవి స్థానిక వార్డు సభ్యులు నజీర్ పాస్టర్ బాబురావు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ నంద్రు అశ్విని

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎర్రుపాలెం తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్విని ఉప సర్పంచ్ షేక్ శభాష్ టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్ క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించి క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీస్తు బోధనలకు లోబడి జీవించాలని ప్రతివారితో ప్రేమ సమాధానం కలిగి జీవించాలని ఏసు బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలని నిన్ను వలె పొరుగు వారిని ప్రేమించమని క్రీస్తు చెప్పినట్లు మనం కూడా మన శత్రువుల్ని ప్రేమిస్తూ ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు గౌసియా బేగం, మున్నీ ,రాజేష్ ,హుస్సేన్, గోపాల రావు, సంక్రాంతి శ్రీవేణి, శ్రీజ, ప్రభాకర్, నర్సిరెడ్డి, నాగబాబు, అక్బర్, బాజీ, కొండ,రోశయ్య,కిషోర్,క్రాంతి,రాజా, జనార్ధన్, చంద్ర మౌళి, పాస్టర్ చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఆర్ ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- 07 లక్షల వ్యయంతో గ్రామానికి సేవ"
- ముచ్చనపల్లి,మాటూరి ల జ్ఞాపకార్థం"
- తమ సంపాదనలో కొంత సమాజ సేవకు"






**వేంసూరు, డిసెంబర్ 25( ప్రజాజ్యోతి ):** ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల కురమగూడెం లోని అంగన్వాడీ కేంద్రం,మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద కూపర్ విండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు కార్పోరేట్ సామాజిక బాధ్యత (సి.ఎస్.ఆర్) లో భాగంగా సుమారు 07 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆర్ ఓ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను నేడు అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభం చేయునున్నారనీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మాటూరి వెంకటేశ్వరరావు గురువారం మీడియాకు తెలిపారు.చీఫ్ సేల్స్ ఆఫీసర్ ముచ్చనపల్లి శ్రావణ్ సాయి మాట్లాడుతూ ఉచిత వాటర్ ప్లాంట్ కు విద్యుత్ కొరత ఏర్పడి ఆటంకం కలగకుండా ఉండే దానికి మద్దతుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.తన తండ్రి ముచ్చనపల్లి రత్నాకర్ రావు(భద్రకాళి), మేనమామ మాటూరి రామకృష్ణచైతన్య ల జ్ఞాపకార్థం తమ సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు,సమాజ సేవకు ఖర్చు చేస్తున్నామని తెలిపా రు.తమ కుల దైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా ఆజ్ఞ మేరకు ఆర్యవైశ్యులు నిజాయతీగా వ్యాపారాలు చేస్తూ సంపాదనలో కొంత భాగం పుణ్యక్షేత్రాల సందర్శనకు, సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలని చెప్పారని అది కూడా పాటిస్తున్నామని తెలిపారు.ఈ ప్రకటన తెలిపిన వారిలో: మాటూరి నరసిం హారావు,కొత్తా రామారావు,మల్లూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్ల వితరణ చేసిన భాగం ఫౌండేషన్




**బోనకల్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా 15 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను బుధవారం గోవిందాపురం ఏ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇసరం కరుణ కి వితరణగా అందజేశారు. మరో 10 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను గ్రామంలోని ఆంజనేయ స్వామి, రామాలయ దేవాలయాలలో అమర్చేందుకు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో నూతన సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు తమ సహకారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతమైన గోవిందాపురం (ఏ) గ్రామ బాహ్య, అంతర్గత రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి దిశగా నడిపించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బోనకల్, ఆళ్లపాడు పంచాయతీలకు తమ సేవా ఫౌండేషన్ తరపున వీధిలైట్లను వితరణగా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు భాగం రాధాకృష్ణ, భాగం రాజేష్, కావూరి వెంకటరావు, భాగం శ్రీనివాసరావు, భాగం పాపారావు, కావూరి జనార్ధన రావు, కావూరి శంకర్రావు,ఇసరం గోపి, బొడ్డబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి, కోదండ రామస్వామి గుడికి పాదయాత్రగా బయలుదేరిన గౌరెడ్డి మాధవ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క మల్లు ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తలపు రెడ్డి నాగిరెడ్డి లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గా గెలిస్తే లక్ష్మీపురం గ్రామం నుండి తెలంగాణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం కోదండ రామ స్వామి గుడికి 150 కిలోమీటర్లు పాదరక్షలు లేకుండా నడిచి వస్తానని గతంలో మొక్కు కొని ఉన్నారు.తలపు రెడ్డి నాగిరెడ్డి లక్ష్మీపురం సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా గురువారం మొక్కు తీర్చుకొనుటకు భద్రాచలం కు పాదయాత్రగా బయలుదేరిన గౌరెడ్డి మాధవ రెడ్డి పాదయాత్ర విజయవంతంగా సాగాలని తలుపు రెడ్డి నాగిరెడ్డి మరియు గ్రామ ప్రజలందరూ కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు.